నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన హరీష్ రావు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ అవంచ లక్ష్మారెడ్డిని సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పరామర్శించి ఓదార్చారు.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. పార్థివ దేహాన్ని ఆమె సొంత గ్రామం అవంచ గ్రామానికి తీసుకువచ్చారు. ఉదయం నుంచి ఆమెను కడసారి చూసేందుకు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజలు తరలివచ్చారు. సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు శ్వేత పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావును పట్టుకొని లక్ష్మారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. లక్ష్మారెడ్డిని హరీష్ రావు ఓదార్చారు. మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ శ్వేత కు నివాళులర్పించారు.అదేవిధంగా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ నిరంజన్ రెడ్డి కమలాకర్ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు వెంకటేశ్వర్ రెడ్డి ,జైపాల్ యాదవ్ ,రామ్మోహన్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,ఉమ్మడి జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు తరలివచ్చి చివరిసారిగా శ్వేత ను చూసి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వాహనాలు జనాలతో ఆవంచ గ్రామం కిక్కిరిసింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

15 న నాగర్ కర్నూల్ లో మాదిగల సభ

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవని సతీష్ మాదిగ

నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సెప్టెంబర్ 15 న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఉమ్మడి జిల్లా మాదిగ ఉద్యోగులు విద్యార్థుల ప్రజల సభ ను తెలంగాణ మాదిగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకో వచ్చని సుప్రీం కోర్టు తీర్పు నిచ్చింది. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాష్ట్రం లో వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ లో ప్రకటించి, ప్రస్తుత ఉద్యోగ నియామకాలలో ఎస్సీ వర్గీకరణ ను అమలు చేస్తూ ఉద్యోగాలు భర్తీ చేస్తానని తెలిపిన సంగతి అందరికి తెలిసిందే. కనుక ఎస్సీ వర్గీకరణ ను 2011 ప్రభుత్వ జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ కులాల జనాభా ఆధారంగా వర్గీకరణ చేయుటకు వెంటనే కార్యాచరణ కు ముఖ్యమంత్రి గారు సిద్ధ పడుటకు, ముఖ్యమంత్రి చేతులను మరింత బలోపేతం చేయుటకు మాదిగలు కలసి రావాన్నారు. కార్యక్రమం కు ముఖ్యతితులు ఏ. చంద్రశేఖర్ మాజీ మంత్రివర్యులు, సంపత్ కుమార్ ఏఐసీసీ సెక్రటరీ, మల్లు రవి ఎంపీ గారు, మంద జగన్నాథం, ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజ్, బక్కని నర్సిములు, పోతుగంటి రాములు, భారత్, చారగొండ వెంకటేష్, గజ్జల కాంతం, మేరీ మాదిగ ప్రో.గాదె దయాకర్, ప్రో ఖాసీం, పిడమర్తి రవి, మంగనూరు వెంకటేష్ టీచర్ స్థానిక రాజేష్ రెడ్డి హాజరైతారు.

నాటు సారాను అరి కడతాం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎక్సైజ్ సిబ్బంది పనితీరు సంతృప్తిగా ఉందని, నాటుసారాను పూర్తిగా అరికట్టాలని డ్రగ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. మంగళవారం ఆయన మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటు సారా,, కల్తీ కల్లు సేవించడం వల్ల అనారోగ్య పాలవుతున్న కుటుంబాలు ఈ జిల్లాలో రోజురోజుకు పెరుగుతు న్నారన్నారు. వాటిని పూర్తిగా కంట్రోల్ చేయడానికి ఎక్సైజ్ యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ఇతర జిల్లాలతో పోలిస్తే మహబూబ్ నగర్ జిల్లాలో డ్రగ్స్ పూర్తిస్థాయిలో కంట్రోల్లో ఉన్నాయన్నారు.నాటు సారా సైతం రెండు జిల్లాల్లో పూర్తిగా లేకుండా చేశారన్నారు. మిగతా రెండు జిల్లాల్లో ఈ రెండు మూడు నెలల్లో పూర్తిగా నాటు సారాను అరికట్టడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో నిఘా పెంచి పని చేయాలని ఎక్సైజ్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన యంత్రంగానికి సూచించారు.నాటు సారా తయారీకి వినియోగిస్తున్నటువంటి బెల్లం,ఆలం,కల్తీ కళ్ళకు వినియోగిస్తున్నటువంటి అల్ప్రాజోలం పట్టుకోవాలని సూచించారు.ఈ మీడియా సమావేశంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి , డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ గాయత్రి హాజరయ్యారు.

కొనసాగుతున్న వినాయక పూజలు



నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కాలనీలోని ఎస్ఆర్‌నగర్ కాలనీ వాసులు నాల్గవరోజు ఘనం గా వినాయక చవితి జరుపు కున్నారు.నాల్గవ రోజు పూజ కార్యక్ర మంలో సునీల్ కుమార్ గౌడ్ దంపతులు,ఆర్మీ సంతోష్ కుమార్ దంపతులు,భాస్కర్‌గౌడ్ దంపతులు,ఉదండాపూర్ భీమయ్య దంపతులు పాల్గొని వినాయకుడికి పూజలు చేశారు.

బూరెడ్డిపల్లి భూఅక్రమాల నిగ్గు తేల్చండి

- జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ

నవతెలంగాణ జడ్చర్ల



బూరెడ్డిపల్లి భూఅక్రమాల నిగ్గు తేల్చండని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ రాశారు.జడ్చర్ల మండలంలోని బూరెడ్డి పల్లి భూముల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు.ఆ ప్రాంతంలోని రెండు సర్వే నెంబర్ల లో వందల కోట్ల విలువైన 106 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా వాటిని అక్రమ మార్గాల్లో దక్కించుకోవడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈమేరకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి లేఖ రాసారు. బూరెడ్డిపల్లిలోని సర్వే నెంబర్ 102లో ఉన్న 61.18 ఎకరాలు, సర్వే నెంబర్ 117లో ఉన్న 45.02 ఎకరాల భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు ఇప్పటికే కొంత మేరకు అన్యాక్రాంతం చేశారన్నారు. అసలు సర్వే నెంబర్లకు బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూములను కూడా రిజిష్టర్ చేసుకున్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ భూములను ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న పేదలను దళారీలు బెదిరిస్తున్నారని తెలిపారు. ఆభూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా తనకు తెలిసిందన్నారు. ఈ భూముల్లో జరుగుతున్న అక్రమాలపై పత్రికల్లో కూడా కథనాలు వస్తున్నాయన్నారు. మార్కెట్లో ఎకరా సుమారు రూ.6 కోట్లకు పైగా పలుకుతున్న ఈ ప్రభుత్వ భూముల విలువ రూ.600 కోట్లకు పైగా ఉంటుందని, ఈ భూములను వివిధ మార్గాల్లో కాజేయడానికి కొందరు ప్రైవేటు వ్యక్తులు, కొందరు నేతల బినామీలు ప్రయత్నిస్తున్నారని ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను తన లేఖలో కోరారు. కాగా జడ్చర్లలోని సర్వే నెంబర్ 149 లో ఉన్న 7.33 ఎకరాల భూముల్లో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆ సర్వే నెంబర్ లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని మరొక లేఖను కూడా అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఇచ్చారు. సర్వే నెంబర్ 149 లో జరిగిన భూ అక్రమాలకు సంబంధించిన అధికారిక పత్రాలను కూడా కలెక్టర్ కు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఈ భూ అక్రమాలపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు.ప్రభుత్వానికి చెందిన భూములను కబ్జా చేసిన వారు ఎంతటివారైనా వదిలేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జడ్చర్ల



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలి,ఇంటి స్థలాలైనా చూపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల మండలంలోని గంగాపూర్ సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండలంలోని గంగాపూర్ గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు.అనంతరం గ్రామంలో దళితులు బీసీలు బలహీనవర్గాల ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ చెత్తలా పేరుకు పోయాయని అట్టి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. సీపీఐ(ఎం) కార్యదర్శిగా జి.లక్ష్మీదేవిని 2వసారీ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జగన్, మండల కమిటీ సభ్యులు టి సత్తయ్య, ఎం నరసింహ, భీమయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

గూడు..గోడు

- గూడు చెదిరి... గుండె కోత మిగిలి
- అధిక వర్షాలకు కుప్పకూలిన గుడిసెలు, మట్టి మిద్దెలు
- గ్రామ చావిడి, కమ్యూనిటీలే ఆవాసాలు
- మొదటి సారి కురిసిన వర్షాలకు 9450 ఇళ్లు
- రెండోసారి కురిసిన వర్షాలకు 524 నేలమట్టం


కరువు జిల్లా పాలమూరు పేదల గూడు చెదిరి గుండె కోత మిగిలింది. పొద్దస్తమానం రెక్కల కష్టం చేసుకొని తలదాచుకునే వారికి చీకటి రోజులు వచ్చాయి. మట్టి మిద్దెలు, పూరిగుడిసెలు కూలి నేలమట్టం అయ్యాయి. ఆవాసాలు లేక గ్రామ చావిడి, కమ్యూని టీలలో బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. నారాయణపేట జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కొత్తపల్లి మండలం ఎక్కమేడులో మట్టి మిద్దె కూలీ తల్లిబిడ్డలు చనిపోయారు.నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోనూ... భార్య, భర్తలు చనిపోయిన ఘటనలు అనేకం. నాగర్‌క్నూల్ జిల్లా తాడూరు మండలం గుంతకోడు గ్రామంలో చింతకాయల వెంకటేష్‌కు చెందిన మట్టి మిద్దె కూలిపోయింది.ఇంట్లో ఎవరూ... లేనిసమయంలో కూలడంతో ప్రమాదం తప్పింది. ఇలాంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో అనేకం ఉన్నాయి. ఈ ఏడాది మొత్తం 9450 ఇళ్లు కూలిపోగా వారం రోజుల క్రితం కురిస వర్షాలకు 524 నేలమట్టం అయ్యాయి. ప్రాణాలతో పాటు సర్వం కోల్పోయిన వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాల వారు కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బాగంగా ఇండ్లు కూలిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న వనపట్ల గ్రామంలో 25 ఇళ్ల నేలమట్టం అయ్యాయి. గొడుగు ఆంజనేయులు డ్రైవర్‌గా పనిచేస్తు జీవనం సాగిస్తుండేవారు. ఆయనకు బార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతనికి సాగు భూమి ఇతర ఆస్తులేవి లేవు. వారం రోజుల క్రితం కురిసిన బారీ వర్షాలకు ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యింది.దిక్కుతోచని స్థితిలో గత ప్రభుత్వం నిర్మించి వదిలిపెట్టిన ఇండ్లలో కవర్లు కట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు.కలెక్టర్, ఎమ్మెల్యేలు సైతం బాదితులను పరామర్శించారు తప్ప వారికి ఎటువంటి బరోసా ఇవ్వలేదు. మరో బాధితుడు బాలరాజు ఇళ్లు సైతం కూలీ పోయింది. ఇద్దరు కొడుకులు ఉన్నారు. కుమార్‌కు ముగ్గురు పిల్లలు, రాములు, ప్రమీళ, కోట్ల సత్యనారాయణ, శ్రీశైలం, సైతులు, రాములు, ఎర్రన్న, రేణుక ఇలా మొత్తం 25 మంది బాదితులు దేశిటికాల గ్రామంలో నిర్మించి వదలిపెట్టిన రెండు పడకల గదులలో కవర్లు కట్టుకొని జీవిస్తున్నారు. ఇక్కడ ఉండరా దంటు కాంట్రాక్టర్లు బాదితులను బయటకు నెట్టేయాలని చూస్తున్నారు. కాంట్రాక్టరుకు బిల్లులు రాలేదన్న కారణంతో బాధితులను ఇండ్లలో ఉండనివ్వడం లేదని బాదితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి సారి కురిసిన వర్షాలకు 9450 కూలిపోయాయి. శిధిలమైన ఇండ్ల బాధితులు పక్కా ఇండ్లకోసం మహబూబ్‌నగర్ జిల్లాలో 63,441 దరఖాస్తులు వచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో 13,960, గద్వాలలో 10,550, వనపర్తి జిల్లాలో 33,309 నారాయణపేట జిల్లాలో 40,581 దరఖాస్తులు వచ్చాయి. తాజాగా కురిసిన వర్షాలకు 524 పాక్షికంగా కూలగా 25 ఇళ్లు నేలమట్టం అయ్యాయి. గత పాలకులు రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇస్తామని ఆశలు పెట్టారు.లబ్దిదారులు వేలల్లో దరఖాస్తులు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ లాంటి ప్రాంతాలో కొన్ని ఇచ్చినా నిజమైన లబ్ధిదారులకు ఇవ్వలేదనే విమర్శలు వచ్చాయి.





ఇల్లు లేక బతుకులు రోడ్డున పడ్డాయి.

అంజనేయులు, వనపట్ల, డ్రైవర్ వృత్తి, నాగర్‌కర్నూల్

మాది వనపట్లగ్రామం.మాకు ఉన్న రెండు గదులు వర్షానికి కూలిపోయాయి. మాకు తల దాచుకుందామన్నా అవకాశంలేదు. చేసేది లేక గత పాలకులు అసంపూర్ణంగా వదలి పెట్టిన రెండు పడకల గదుల్లో తల దాచుకుంటున్నాం..

వర్షాలకు తడుస్తూ...

చలికి వణుకుతూ. బతుకుతున్నాం

బాలరాజు, వనపట్ల, నాగర్‌కర్నూల్ మండలం

వర్షాకాలం వస్తే.. చాలు మా ఇళ్లు ఎప్పుడు కూలుతుందో అన్న బయంతో ఉండేవాళ్లం. ఈసారి కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు నేలమట్టం అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం సొంతింటి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరుతున్నాం.

ఇల్లు కూలిన వారికి సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

జిల్లాలో వందలాది మంది ఇండ్లు కూలీ నిర్వాసితులు అయ్యారు. వారికి గూడు లేకుండా పోయి ంది. ప్రభుత్వం వెంటనే అసంపూర్ణంగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి.

ఆర్. శ్రీనివాసులు,
సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నాగర్‌కర్నూల్

బాధితులకు నష్టపరిహారం అందజేస్తాం

జిల్లాలో మట్టి ఇండ్లు కూలిపోయాయనే సమాచారం ఉంది. వాటిని ఇదివరకే సర్వే చేశారు. ప్రభుత్వం వాటికి పరిహారం చెల్లిస్తుంది. పూర్తిగా కూలిన ఇండ్ల విషయంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు పక్కా ఇండ్ల నిర్మాణం చేసే అవకాశాలు ఉన్నాయి.

విద్య భాస్కర్,
ఇఇ, హౌసింగ్, మహబూబ్‌నగర్

వరద బాధితులకు చేయూతనిద్దాం సీఐటీయూ



జడ్చర్ల : రాష్ట్ర కమిటీ సీఐటీయూ పిలుపు మేరకు వరద బాధితులకు చేయూత నిద్దామని జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అన్నారు. మంగళవారం జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికుల ఆధ్వర్యంలో బాదేపల్లి పట్టణం లో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్లో వరదలు వచ్చి చాలా మంది నిరాశ నిరాశ్రయులయ్యారని వారందరికీ తోడ్పాటుగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులోవిరాళాల సేకరణ చేశారు. జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్, జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్లో, వరదలొచ్చి చాలామంది నిరాశ్ర యుల య్యారని,ఉపాధి కోల్పోయా రన్నారు. బాదేపల్లి పట్టణంలో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం అన్ని దుకాణాల యజమానులు దగ్గరకు వెళ్లి క్యాంపెయిన్ చేస్తున్నా మన్నారు. గత నెలలో కూడా కేరళ వరద బాధి తులకు 3600 /రూపాయలు పట్టణంలో చందాలు చేసి రాష్ట్ర కమిటీకి చెల్లించినా మన్నారు, మున్సి పల్ పట్టణ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు, ఉపాధ్య క్షులు, మహేష్, నరసింహ, కేశవులు, కృష్ణ మాట్లాడు తూ పట్టణం లో మున్సిపల్ కార్మికులకు వరద బాధి తులకు చందాలు ఇచ్చి నటువంటి అన్ని షాపుల యజ మానులకు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో విద్యా సాగర్ యాదయ్య, మహిళలు కార్మికులు,యాదమ్మ ఇందిరమ్మ, స్వరూప,అంజమ్మ,బురెడ్డిపల్లి లక్ష్మి,లక్ష్మమ్మ, బాలమ్మ,బెల్లం జయమ్మ కార్మికులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మహమ్మదాబాద్:పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని డాక్టర్ కిషోర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం ఎక్కువ తీసుకోవడం వల్ల పిల్లల ఎదుగుదలతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.కార్యక్రమంలో ఐసీడీ ఎస్ సూపర్వైజర్ మల్లమ్మ,అంగన్వాడి టీచర్స్ అరుణ, లలిత, వరలక్ష్మి,ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : పౌష్టిక ఆహారంతోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని, క్షయ వ్యాధి సోకినవారు ఆరు నెలలు మందులు వాడితే నయం అవుతుందని డాక్టర్ శివకాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని వేముల గ్రామంలో క్షయనిర్ధారణ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. 125 మందిని ఎక్రేకు పరీక్షలు నిర్వహించారు.44మందిని తెమడ పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.వేముల గ్రామంలో మూడు సబ్ సెంటర్లు, బోయిన్పల్లి సబ్ సెంటర్, మిడ్జిల సబ్‌సెంటర్, వేముల సబ్ సెంటర్, గ్రామాల ప్రజలుకు పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రిషికేష్ ఐసిఎం ఆర్ కిరణ్, యాసీన్, ఎస్‌టిఎస్, తిమ్మలు ,హెల్త్ అసిస్టెంట్ దేవయ్య జంగయ్య, సంపత్ కుమార్, ఏఎన్ఎంలు ప్రమీల,నీలమ్మ ,ఆశా కార్యకర్తలు లక్ష్మమ్మ ,సుగుణమ్మ, ఎల్లమ్మ ,నర్మద ,యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి మృతి బాధాకరం

- శ్వేతారెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ- బాలానగర్ /జడ్చర్ల

మహబూబ్‌నగర్‌జిల్లా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అకాల మరణం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంగళ వారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల అవంచ గ్రామంలో లక్ష్మారెడ్డి వారి నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మారెడ్డిని పరామర్శించి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మిడ్జిల్ : బీఆర్ఎస్ పార్టీ పాలమూరు జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత రెడ్డి మరణం బీఆర్ఎస్‌కి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జడ్చర్ల, కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక సమస్యలు పరిష్కారం అత్యవసరం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజల్లో దాగి ఉన్న అనేక సమస్యలకు మానసిక సమస్యలు పరిష్కారం అత్యవసరమని ఎస్వీఎస్ మానసిక విభాగ అధిపతి డాక్టర్ అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆస్పత్రి ఆవరణంలో మానసిక సమస్యలపై రోగులలో అవగాహన కల్పించారు.మానసిక సమస్యలు పెరిగి నప్పుడే మత్తు పదార్థాలకు ప్రజలు దూరం అవుతారని ,వాటిపై నిరంతరం అవగాహన కల్పించడం తక్షణ అవసరమన్నారు. మానసిక ఒత్తిళ్లు పెరుగుతే ప్రజలలో ఆత్మహత్యలు పెరుగుతాయని అందరం కలిసికట్టుగా నివారించాలని తెలిపారు.ఎంబీబీఎస్ విద్యార్థులు మానసిక రుగ్మతలపై నాటికలు వేసి అందరిలో అవగాహన కల్పించారు.మేనేజింగ్ డైరెక్టర్ రాంరెడ్డి ఆస్పత్రిలో మానసిక వైద్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారు.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారు.



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా ప్రపంచానికి తెలియజేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మలి దశ తెలంగాణ ఉద్యమానికి చాకలి ఐలమ్మ ,దొడ్డి కొమరయ్య లాంటి అమరవీరులు స్ఫూర్తిని ఇచ్చారని, వారి స్ఫూర్తితోనే సబ్బండ వర్ణాలు తెలంగాణ కోసం సమ్మె చేస్తే ఢిల్లీ దిగొచ్చి తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ మహిళలు, ఆడ బిడ్డలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఇచ్చారని, అలాంటి చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తకాలలో భద్రపరుచుకుని అందరికీ అందించాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో





ఆడపిల్లల చదువు, ఉద్యోగాలు, వారి భద్రతపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, జిల్లా రజక సంఘం గౌరవాధ్యక్షులు నర్సింహులు, పురుషోత్తం, మల్లేష్ ,దుర్గేష్, పాండు, సాయి పాల్గొన్నారు.

బాలానగర్ :తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జాతీయ రహదారిపై బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద సంఘం నాయకులతోపాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. మండల రజక సంఘం అధ్యక్షుడు విట్యాల శంకర్. జిల్లా ఓబీసీ సెల్ తిరుపతి. మండల ఓబీసీ సెల్ చైర్మన్ యాదయ్య. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య. రామయ్య.భాస్కర్, శీను,రవికుమార్, జంగయ్య. పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ వర్ధంతిని సీఐటీయూ సంఘం ఆధర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం అన్నాసాగర్



గ్రామంలోని రైతు వేదికలో సాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి ఉన్నారు.

మహబూబ్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె విగ్రహానికి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేసినట్టు చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,ముడా మాజీ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్ లు రగణేష్, రాము, కట్టా రవి కిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివరాజ్, సీనియర్ లీడర్స్ నవకాంత్, పాల సతీష్, చిట్యాల సుధాకర్, కిషన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతో గొప్పదని మండల రజాకా సంఘం నాయకులు రాములు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అనంతయ్య గుప్తా,కృష్ణయ్య, పవన్ కుమార్, వేణు గౌడ్,గూళ్ళ శ్రీనివాస్, బాలరాజ్, వెంకటయ్య, దస్తయ్య, మైబు,బ్రహ్మం,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-మదనపురం

మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్‌తో కమిటీ సభ్యులకు మంగళవారం మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాంలింకన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు ఆవుల మాసన్న, తూము విజయ్, శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, శేఖర్‌రెడ్డి, రాములు, పావని తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరుపేదల సర్వే

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు పట్టణంలోని 9వ వార్డు సంజీవ నగర్ కాలనీలో పర్యటించి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్.రాజు మాట్లాడుతూ సర్వే నివేదికను అధికారులకు అందజేస్తామనా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు భారతీయుడు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త నమూనాల సేకరించి ఎలిజా పరీక్షలకు పంపించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన గోపాల్‌పేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి గర్భిణీని మొదటి త్రైమాసికంలోనే గుర్తించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవం జరిపించే విధంగా చూడాలని మండల వైద్యాధికారిని ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకో వాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో ఆయన మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు.

రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు చేసుకోవాలి

గోపాల్‌పేట మండలం ఏదుట్లలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణం మాఫీ కానీ రైతుల కుటుంబ మ్యాపింగ్ చేస్తుండగా కలెక్టర్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి రుణమాఫీ కాకపోవడానికి ఉన్న ఇబ్బందులను ఆయన పరిశీలించారు. వ్యవసాయ రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరి చేశాక డబ్బులు జమ అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, తాసీల్దార్ తిలక్ , మెడికల్ ఆఫీసర్ ఉన్నారు.

బొల్లారం బాలపీరుకు రాష్ట్ర నాయకుల పరామర్శ



బాలపీరును పరామర్శిస్తున్న సీపీఎం రాష్ట్ర నాయకులు జాన్‌వెస్లీ,జబ్బార్

నవతెలంగాణ-వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో, ప్రత్యేకంగా కొల్లాపూర్ ప్రాంతంలో ఎన్నో ఉద్యమాలు నిర్మించిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, బొల్లారం గ్రామానికి చెందిన కామ్రేడ్ బాలపీరును సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకొని పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇబ్బందులు పడుతున్న బాలపీరు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో దిగులు చెందవద్దని, త్వరగానే కోరుకుంటారని భరోసానిచ్చారు. బాలపీరును పరామర్శించిన వారిలో పార్టీ సభ్యులు ఖాజా హుస్సేన్, కృష్ణ ప్రసాద్, గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకొల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా మంగళవారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాజీ మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఆత్మకూరులో డ్రై డే కార్యక్రమం




డ్రైడేలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, సిబ్బంది

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్ అధికారులు రెండో వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నిలువ నీటిని పాల ద్రోయడం వంటివి చేసి, వార్డు ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాస్, కౌన్సిలర్ తబ్బం మోసిన్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



పాడైన కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించినట్లు తెలిపారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

వీరనారి చాకలి ఐలమ్మ

- సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘననివాళులు
- ఆమె పోరాట పటిమను కొనియాడిన నాయకులు
- ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని మహిళలకు పిలుపు

వనపర్తి జిల్లాలో మంగళవారం సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్థంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆమె పోరాట పటిమను కొనియాడారు. భూమి కోసం..భుక్తి కోసం రజాకర్లు, దేశ్‌ముఖ్‌లను ఎదురించిన ఆమె స్ఫూర్తితో మహిళలపై పెరిగిపోతున్న దాడులు, వేధిపులను అరికట్టేందుకు ఉద్యమించాలని మహిళలకు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్థంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్, నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జబ్బార్ మాట్లాడుతూ ఐలమ్మ భూస్వాముల ఆగడాలను ఎదురించేందుకు ఎర్రజెండా పట్టి విస్నూర్‌లో దేశ్‌ముఖ్, రజాకర్ల అరాచకాలపై ఎదురుతిరిగిందన్నారు. మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబట్టి దేశ్‌ముఖ్, రజాకర్ల గూండాలను తరమి కొట్టిన వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సాయిలీల, మహేష్, ఉమా, సుగుణమ్మ, ఖలీల్, బాబు, రాము, మైకిల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

సీపీఎం పట్టణకమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, పార్టీ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వరచారి, రమేష్, ఉమా, నాయకులు గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బీసన్న, సాయిలీల, దేవరాజు, రాములు, ఎం.మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...

ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, సహాయ కార్యదర్శి రేణుక, కవిత, పద్మ, చంద్రమ్మ, చంద్ర, అరుణ, లక్ష్మి, రాధిక, భాగ్యమ్మ కళావతి, మహేశ్వరి పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో రైతు సంఘం, రజక సంఘం ప్రజా సంఘాలు ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్ తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, వీపనగండ్ల గ్రామ ఒకటవ కార్యదర్శి ఆశన్న, రెండో కార్యదర్శి నక్క ఈశ్వర్, నాయకులు నక్క ఆంజనేయులు, రామన్‌గౌడ్, రామకృష్ణ, రైతు సంఘం నాయకులు వెంకటయ్య, ఎత్తం బాలస్వామి, రవీందర్‌రెడ్డి, రజక సంఘం నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పానగల్: మండల కేంద్రంతో పాటు రేమద్దుల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్, నాయకులు జీ.వెంకట్ తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె పోరాట పటిమను కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎం.వెంకటయ్య, ఐద్వా నాయకురాలు జి.పద్మ లక్ష్మి, సాయినీల, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ , రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తెల్లరాళ్లపల్లి గ్రామం, తండాలో జరిగిన కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, అనిత, సీపీఎం నాయ కులు బాబునాయక్, రవి నాయక్, మండల కమిటీ సభ్యులు జములయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కృష్ణయ్య, నాగయ్య, భీమయ్య, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పట్టణంలోని హమాలి సంఘం కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఐలమ్మ చిత్రమటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొబ్బిలి నిక్సన్, హమాలి సంఘం అధ్యక్షుడు ఆంజ నేయులు, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మదనాపురం మండల కేంద్రంతో పాటు అజ్జకోలు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ మంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు, అజకోలు మాజీ సర్పంచ్ బుచ్చన్న, రజక సంఘం మండల నాయకులు తిరుపతన్న, సత్యం, శ్రీకాంత్, సీపీఎం మండల నాయకులు వెంకటేష్, సత్యన్న, చెన్నయ్య, చిరంజీవి, మన్యం, శాఖ కార్యదర్శి మనివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్రహాంలింకన్, స్థానిక నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ లక్ష్మన్న, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, పట్ట ణ అధ్యక్షుడు రామకృష్ణ, కోటేష్, వెంకటన్న, కృష్ణ, చికెన్ రాములు, రజక సంఘం నాయకులు బాలస్వామి, అరు ణ్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎండీ.జబ్బార్



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు



పెబ్బేరులో నివాళులర్పిస్తున్న సీపీఎం, హమాలీ సంఘం నాయకులు



వీపనగండ్లలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



వనపర్తిలో నివాళులర్పిస్తున్న ఐద్వా సభ్యులు





మదనాపురం మండలంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, తహసీల్దార్ అబ్రహాంలింకన్



పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో నివాళులర్పిస్తున్న ఐద్వా సభ్యులు

అంగన్‌వాడీ భవనాలను ఆధునికరించాలి: కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలోని అంగన్వాడీ భవనాలను ఆధుని కరించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి భవనాలలో మరుగుదొడ్లు, తాగునీటి వసతితో పాటు పెయింటింగ్ ఇతరత్రా సదుపాయాలతో ఆధునికరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదే శించారు. ఇందుకు అవసరమైనటువంటి అంగన్వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని సిడిపిఓ లను ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు లేని 55 భవనాలు మరుగుదొడ్లు, ఆరు భవనాలలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని విటితో పాటు కొన్ని అంగన్వాడి కేంద్రాల ను ఆధునికరించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పనులు మంజూరు చేసి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటి బిల్లులు సమర్పించాలని ఈ నెలాఖరు వరకు అన్ని బిల్లులు చెల్లింపు అయ్యే విధంగా జిల్లా ప్రణాళిక అధికారితో సమన్వయం చేసుకోవాలని ఈ పంచాయతీరాజ్‌కు సూచించారు కొత్తకోట మోడల్ స్కూల్ అదనపుగదులకు అవసరమైన తక్షణ మరమ్మత్తులను ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ 100% పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిడి గ్రామీణ అభివృద్ధి శాఖ డిఆర్డిఓ ఉమాదేవికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు పంచాయతీరాజ్ కార్య నిర్వాక ఇంజనీర్ మల్లయ్య జి సి డి ఓ సుబ్బలక్ష్మి , డి యి లు తదితరులు పాల్గొన్నారు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సురభి

ఆత్మహత్య ప్రజారోగ్య సవాల్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆత్మహత్య అనేది ఒక ప్రధాన ప్రజారోగ్య సవాల్ అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ అన్నారు మంగళవారం ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు నివారించగలిగితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించవచ్చాన్నారు. ప్రతి ఆత్మహత్య సుదూర సామాజిక భావోద్వేగా ఆర్థిక పరిణా లను కలిగి ఉంటుందని, దీని వలన వారి కుటుంబాలను న మాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఆత్మహత్య నివారణకు సమాజ మద్దతు కూడా సృష్టించవచ్చునని ఆయన అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ సమస్యపై దృష్టి పెట్టి ప్రజల్లో అవ గాహన పెంచడం ద్వారా ఆత్మహత్య లను నివారించవచ్చు అని ఆయన అన్నారు.



వ్యక్తి అదృశ్యం-కేసు నమోదు

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అదృశ్యమైనట్లు భార్య మణెమ్మ ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు మండల పరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు (46) శుక్రవారం ఇంటి నుండి పని నిమిత్తం ఆత్మకురు పట్టణానికి వెళ్లి అక్కడి నుంచి కుమారుడు వినయ్‌ను మహబూబ్‌నగర్‌లో దింపి వస్తానని చెప్పి వెళ్లాడు. మహబూబ్‌నగర్‌లో కుమారుడిని దింపాక భార్య ఫోన్ చేయగా తర్వాత ఫోన్ చేస్తానని చెప్పాడన్నారు. అనంతరం ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ వచ్చిందన్నారు. అప్పట్టి నుంచి భర్త ఇంటికి బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. భార్య మనెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



శ్రీనివాసులు (ఫైల్)

పూజలందుకుంటున్న గణనాథులు



నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోప్రతిష్టించిన గణనాథులు మంగళవారం ప్రత్యేక పూజలు అందుకున్నారు. పురపాలక కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం దగ్గర పెద్ద లు చెక్కభజన చేశారు. వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలోని నరసింహ నగర్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో యువకులు వినాయకుని కొన్ని సంవత్సరాల నుంచి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మూడవరోజు వినాయకుని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేశగౌని, బస్వరాజ్ గౌడ్ అలివేలమ్మ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి డిపో మేనేజర్, మెకానికల్ ఫోర్ మెన్ దేవేందర్ రవు, కృష్ణయ్య తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు




కోర్టు ఆవరణలో కాంగ్రెస్‌నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అవకతవకలపై నిలదీసినందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసులు నమోదైన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగిన విషయంపై ప్రశ్నించినందుకు, వనపర్తి రోడ్డు విస్తరణలో పాక్షికంగా ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయపరంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి పాట్లు కేటాయించాలని ప్రశ్నించినందుకు, బాధితులకు న్యాయం జరగాలని నిరసన వ్యక్తం చేసినందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టిందన్నారు. అందులో భాగంగా వనపర్తి కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. కోర్టుకు హాజరైనవారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షకీల్, షబ్బీర్, రాజేంద్రప్రసాద్, మొగిలి సత్యారెడ్డి, వెంకట్‌రాములు, గంధం రాజశేఖర్, రంజిత్‌కుమార్, రాములుయాదవ్, చాకలి అలి వేలమ్మ, గంధం సునీల్ కుమార్, ఎల్లస్వామి, వినయ్, సాయిగౌడ్, సిద్ది అశోక్ ఉన్నారు.

గ్రామస్తుల సమస్య పరిష్కారం



నవతెలంగాణ -పెబ్బేరు

మండల పరిధిలోని సుగూర్ గ్రామంలో ఇండ్లమధ్య పేరుకుపోయిన మురుగు నీటిని మంగళవారం తొలగించి గ్రామస్తుల సమస్యను పరిష్కరించినట్లు కాంగ్రెస్ నాయకుడు నరసింహనాయుడు తెలిపారు. గత కొన్ని నెలలుగా ఇండ్ల మధ్య గుంతల్లో మురుగునీరు చేరి దుర్వాసనతో పాటలు దోమలు అధికమై రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టికి తేగా వారు సమస్యను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వివరించగా స్పందించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానిక నాయకులకు సూచించారు. దీంతో నరసింహనాయుడి ఆధ్వర్యంలో మురుగునీటిని తొలగించి గుంతలను పూడ్చి వేశారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు నరసింహ నాయుడు, మండగిరి రాములు, అప్పారాల మన్యం, ఉప్పరి స్వామి, బోయరాజు, కుమ్మరి ఎల్లస్వామి, కాయ్యుమ్,దండు వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

పాత హాస్టల్ తొలగించి.. విద్యార్థులకు న్యాయం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్
- శిథిలావస్థతో ప్రమాదకరం
- ఆట స్థలం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర పాత హాస్టల్ భవనాన్ని తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అధికారులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం హాస్టల్ ఆవరణలో ఉన్న పాత హాస్టల్ బిల్డింగును తొలగించాలని అనేక సందర్భాలలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇది ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పూర్తిగా శిథిలావస్థకు నేలమట్టం చేసి విద్యార్థులు ఆడుకునే ఆట స్థలంగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009లో కొత్త భవనం నిర్మాణం చేసి అందులో విద్యార్థులను షిఫ్ట్ చేశారని ఆ భవనం ముందు ఉన్న పాత హాస్టల్ శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందోనని హాస్టల్ విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అక్కడ ఉండే స్థలాన్ని ఆటస్థలంగా మార్చాలని డిమాండ్ చేశారు. పాత భవనం అక్కడ ఉండడంతో చెట్లు పొదలు, నీటి నిల్వ ఉండడం వలన పక్కనే ఉన్న హాస్టల్‌లోకి ఈగలు, దోమలు వస్తున్నాయని, అంటువ్యాధుల బారిన పడి విష జ్వరాలు బారిన పడుతున్నామని విద్యార్థులు తెలిపారన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడడం కోసం పాత హాస్టల్‌ను కూలగొట్టి విద్యార్థులను రోగాల బారి నుండి కాపాడాలని కలెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.లాల్ మహ్మద్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు ఖాసీమామ్, కృష్ణయ్య, మాసయ్య, బక్కయ్య, చిన్నయ్య, భరత్ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ డివిజన్ కార్యాలయం.. ఏర్పాటు చేయాలని సీఎండీకి వినతి

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తిలో విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా నాయకులు టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారుకి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో వినతిపత్రం అందజేశారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు రామచందర్ నాయక్, రాష్ట్ర నాయకులు నిరంజన్ యాదవ్, రాజు, తిరుపతయ్య, రామస్వామి తదితరులు సీఎండీకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అత్యధిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నందున కల్వకుర్తిలో డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని ఆయనకు విన్నవించారు. డివిజన్ కార్యాలయం ఏర్పాటు విషయంలో వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ కల్వకుర్తిలో విద్యుత్తు డివిజన్ కార్యాలయం ఏర్పాటు విషయం పరిశీలిస్తానని తెలిపారు.

-సీఎండీకి సన్మానం..

కల్వకుర్తి నియోజకవర్గ కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఆయనకు శాల్వా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్వకుర్తిలో విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, అదే విధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో స్టోర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ కల్వకుర్తిలో డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో స్టోర్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఘునందన్, నర్సిరెడ్డి, లక్ష్మణ్, రాఘవేందర్ గౌడ్, పాండు నాయక్, యాదయ్య, విద్యుత్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు, మల్లేష్, రేవంత్, సిరాజ్, వెంకటేష్, శ్రీధర్, మధు, శేఖర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కోఠి మహిళా యూనివర్సిటీలో క్యాంపస్‌లో పీజీ సీటు సంపాదించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కళాశాల విద్యార్థిని నందినికు కెమిస్ట్రీ విభాగంలో సీటు సాధించగా, బండి అనిత బాటనీ విభాగంలో పీజీ సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. సీటు సాధించిన సందర్భంగా ఆయా డిపార్ట్‌మెంట్ల హెచ్ఓడీలను ఇతర సబ్జెక్టుల అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, కోదండ రాములు, ఉమాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు.

జై గౌడ ఉద్యమ జిల్లా అధ్యక్షునిగా హరీష్ గౌడ్



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రానికి చెందిన కాటమణి హరీష్ గౌడ్ జై గౌడ ఉద్యమం జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావుగౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన జై గౌడ ఉద్యమ సంఘ ఎన్నికల్లో ఆయనకు ప్రత్యేకంగా ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందజేశారు. కొల్లాపూర్‌కు చెందిన సోమ భాస్కర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ గౌడ కులాభివృద్ధికి, గౌడ కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. సమాజంలో సామాజిక సేవలకు నిత్యం తోడ్పడుతామన్నారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు మాదు సత్యంగౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సోమప్రగతి గౌడ్, నానిగౌడ్, గౌడ నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని వినతి



నవతెలంగాణ-తెలకపల్లి

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గణనాథులను నిమజ్జనం చేయడానికి మండల కేంద్రంలోని స్థానిక పెద్ద చెరువు దగ్గర ఏర్పాట్లు చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులు తెలకపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద చెరువు దగ్గర కట్ట పైన కంపచెట్లు ఉన్నాయని నిమజ్జనానికి ఇబ్బందవుతదని వాటిని వెంటనే తొలగించి తగిన ఏర్పాట్లు చేయాలని వారు కోరారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష

వెల్దండ : మండల పరిధిలోని పెద్దపూర్ గ్రామానికి చెందిన దండుగుల శేకర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ మంగళవారం వెల్దండ పోలీసులకు పట్టుబడ్డాడు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టు న్యాయ మూర్తి జాడ కావ్య ఎదుట హాజరు పరచగా కేసును విచారించి ముద్దాయికి ఒక్క రోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

ప్రత్యేక అధికారుల పాలనలో.. గ్రామీణ పాలన వ్యవస్థ అస్తవ్యస్తం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు తెలిపారు. గత మూడు నెలలుగా మిషన్ భగీరథ మంచి నీటి పైపు పగిలి ఆ మంచినీటి పైపులో మురుగునీరు కలుస్తున్నా పట్టించుకోని అధికారులు లేరని విమర్శించారు. కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ గ్రామంలో మూడు నెలల క్రితం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీటీ పైప్‌లైన్ పగిలి ఆ పైపులో మురుగునీరు చేరడంతో ఆ నీరు కనిషితమవుతుంది. ఆ నీటిని తాగి రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక అధికారుల పాలనలో మేం ప్రతిరోజు విన్నవించుకున్న ఆ చేస్తాం.. చూస్తాం.. అన్న మాటే తప్ప ఇంతవరకు చేసింది లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కాబట్టి తక్షణమే ఆ పైపులైన్ మరమ్మత్తులు చేయించి సురక్షిత మంచినీరు అందించాలని గ్రామ ప్రజలు కోరారు.

త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులపై సమీక్షించారు. ప్రస్తుతం గ్రామంలో నిర్మాణమవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణా పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. రోడ్ల విస్తరణ, అండర్ డ్రైయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు నాలుగు వరుసల రహదారి విస్తీర్ణ పనులను, విద్యుద్దీకరణ లాంటి అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పనులు అన్నింటిని నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న అన్ని రకాల అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి.రమేష్, వివిధ శాఖల అధికారులు, వంగూరు మాజీ జడ్పీటీసీ కెవియస్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- జాజాలలో సీపీఐ(ఎం) శాఖ మహాసభ



వంగూరులో..

నవతెలంగాణ-వంగూరు

పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. వంగూరు మండలం జాజాల శాఖా మహాసభ మంగళవారం జాజాల గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా పోరాడుతుందని, పేదల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసేది సీపీఐ(ఎం) ఎర్రజెండానే అన్నారు. పెట్టుబడుదారి వ్యవస్థ సమాజానికి పరిష్కారం కాదని, దోపిడీ లేని సమాజం రావాలన్నా, సమ సమాజం రావాలన్నా అది ఎర్రజెండా ద్వారానే సాధ్యమైతుందని చెప్పారు. కష్టజీవుల కోసం రైతు కూలీల కోసం పనిచేసే ఎర్రజెండును ఆదరించాలని ఎర్రజెండాల ద్వారానే గ్రామాల అభివృద్ధి చెందాయని పేదలందరూ సీపీఐ(ఎం)లో చేరాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రాష్ట్రంలో భూ పంపిణీ చేసిందని, 10లక్షల ఎకరాల భూములను పేదలకు వచ్చిందని వీరనారి చాకలి ఐలమ్మ లాంటి పోరాట వరసత్వంతో ఎర్రజెండా ముందు పోతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, గ్రామ కార్యదర్శి పులిజాల అశోక్, నాయకులు లక్ష్మయ్య, పరశురాము, వీరయ్య, రామస్వామి, శంకరయ్య, శ్రీకాంతు, మహేష్, పరమేష్, చిట్టెమ్మ, సంధ్య, రేణుక పాల్గొన్నారు.


కందనూలులో..


అచ్చంపేటలో..

అచ్చంపేట : తెలంగాణ సాయుధ రైతన్న పోరాట వారసులుగా కమ్యూనిస్టులకు ఆ హక్కు ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగారం గ్రామంలో సింగారం శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభలు నిర్వహించారు. గ్రామంలో శాఖ కార్యదర్శి కొండముని బక్కయ్య జెండా ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, గ్రామ శాఖ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, చిన్న అంజనేయ, శాఖ కార్యదర్శి బక్కయ్య, బుచ్చయ్య, నీలం వెంకటయ్య, అంజనేయులున్నారు.

కందనూలు : జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత హాజరై రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎర్రజెండా పార్టీ ప్రజల కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, మండల కార్యదర్శి కొంపల్లి అశోక్, పాదిలి రామయ్య, సత్యనారాయణ, నరసింహ, కురుమయ్య, మల్లికార్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన గణనాధుల నిమజ్జనోత్సవం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలోని గణనాథుల నిమజ్జనోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు, అన్నదానం, లడ్డు వేలం పాటలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మండల పురవీధుల గుండా శోభాయాత్ర సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున బతుకమ్మలు, కోలాటం వేసి నిమజ్జనానికి తరలించారు. అనంతరం స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణపతి యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు మహిళా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బుడ్డ మహేష్ డ్రైవర్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డ్రైవర్ యూనియన్, గ్రామస్తులు కలిసి రూ.92వేలు జమ చేశారు. గెలవలంబ మాత యూత్ రూ.5వేలు, హనుమాన్ యూత్ రూ.5 వేలు, కాంగ్రెస్ యువ నాయకులు అరటి సలేశ్వరం రూ.10వేలు మొత్తం లక్షా13వేల రూపాయలను మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించారు. మానవత్వంచాటుతూ మీ కుటుంబానికి అండగా మేమున్నామంటూ అందరూ ముందుకొచ్చారు.

రోడ్లు ఇలా.. నడిచేది ఎలా..?




నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ 17వ వార్డు బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతలుపడి నీళ్ల నిలిచి ఇబ్బందికరంగా తయారయ్యింది.బైకుల ద్వారా పోవడానికి రావడం లేదు. బైకు టైర్లలో మట్టి ఇరక్కుని పూర్తిగా ఇంజన్లు పాడైపోయాయి. నడవడానికి కూడా రావడం లేదు. కాబట్టి గుంతల దగ్గర బట్టి వేయాలని కోరుతున్నాం. అదేవిధంగా రోడ్డును వేయాలని గుంతలను పూడ్చడానికి జేసీబీతో బాగు చేయాలని కోరుతున్నాం. కాలనీకి మంచినీళ్ల ట్యాంకు వచ్చే అవకాశం లేదు. గ్యాస్ సిలిండర్ వాహనం వచ్చే అవకాశం లేదు. ఎవరికైనా అనారోగ్యం ఏర్పడ్డ కనీసం ఆటోలు వచ్చే అవకాశం లేదు. మా రోడ్లను బాగు చేయించండి. బురదతో ఉన్న కాలనీలో వర్షం తగ్గిన కనీసం బ్లీచింగ్ పౌడర్ వేసే పరిస్థితి లేదు. నీటి బోర్ల దగ్గర నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి. మంచినీటి బోర్ దగ్గర ఉన్న పాడుపడ్డ బావి పూర్తిగా నీటితో నిండుకున్నది. అందులో నుండి దోమలు విపరీతంగా వస్తున్నాయి. పాములు కూడా వస్తున్నాయి. బావిని పూడ్చాలని మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించాలనికాలనీవాసులు కోరారు.

ఒకక్షణం ఆలోచించు.. ఆత్మహత్య నివారించు

- డాక్టర్ బోనాసి ఆలోచన, డాక్టర్ తేజశ్విని
- ఆత్మస్థైర్యమే ఆత్మహత్య నిరోధానికి తోడ్పాటు



నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు, గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బోనాసి ఆలోచన మాట్లాడుతూ మానవ జీవితంలో సమస్యలు మరణానికి దారి తీయకూడదని, సమస్యలకు పరిష్కారం మరణం కాదని, ప్రతి ఒక్కరు ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. మంచి ఆలోచనలు ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక, శారీరక, మానసిక ఇబ్బందులు ఉన్నప్పుడు తప్పనిసరిగా తోటి వారితో, బంధువులతో, స్నేహితులతో, పక్కవారితో విషయాలను చెప్పుకొని మానసిక స్థితి మెరుగుపరచు కోవాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక లక్ష్యంతో చదవాలన్నారు.మానసిక ఒత్తిడి నివారించుటకు ప్రతి విద్యార్థి కొంత సమయం యోగా, ధ్యానం, ఆటలాడడం, సైక్లింగ్, వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. గంగారం లో డాక్టర్ తేజశ్విని మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ఆత్మహత్యలు చేసుకునే సందర్భాలు నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై క్షుణ్ణంగా తెలిపారు. ప్రతి విద్యార్థి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. సాత్విక ఆహారంతో ఆలోచనలు మెరుగుపడతాయన్నారు. అవసరమైన వారు టెలిమానస్ 14416 నెంబర్లు సంప్రదించి ఉచితంగా సూచనలు, సలహాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వరప్రసాద్, బాలకృష్ణ రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు బాలమణి, శశికళ ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, అబ్దుల్ సలీం, జ్యోతి, జకీయా బేగం, ఉపాధ్యాయులు మల్లికార్జు న్, రాజారాం, రత్నశేఖర్, సువర్ణ, నాగభారతి, యాదగిరి విద్యార్థులు, ఆశా కార్యకర్తలున్నారు.

రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు



నవతెంగాణ-కొల్లాపూర్ రూరల్

భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, ఆ రాజ్యాంగమే దేశ సమఖ్యత సమగ్రతలను నిలబెడుతుందని ఆ రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం కొల్లాపూర్ కెఎల్ఐ గెస్ట్ హౌజ్‌లో రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆ సంఘం మండల కార్యదర్శి బత్తిని రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం, మతం, భాషా, ప్రాంతాలకతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని, సామాజిక శక్తులు అడ్డుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు, న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటల జీవించాల్సి వస్తుందన్నారు. ఈ సెమినార్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంతటి కాశన్న, పులిజాల పర్శరాములు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ అవాజ్ జిల్లా నాయకులు ఎండి.సలీం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సురేందర్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.హనుమంతు, కేవీపీఎస్ మండల నాయకులు సంజీవ్, రాజు, సాయి, శేషు, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'ఐలమ్మ'

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'ఐలమ్మ' స్ఫూర్తిని కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, మండల కార్యదర్శి గుంపల్లి అశోక్, నాయకులు పొదిల రామయ్య, సత్యనారాయణ, నరసింహ, వెంకటేష్, కురుమయ్య, మల్లికార్జున్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : భూస్వాముల ఆగడాలను ఎదురొడ్డి ప్రతి ప్రతిఘటించిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం కొల్లాపూర్‌లోని వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అంతటి కాశన్న పులిజాల పరశురాములు ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి.సలీం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సురేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.హనుమంతు, మండల కార్యదర్శి బత్తిని రాజు, సంజీవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో : తెలంగాణ ఉద్యమకారిణి చిట్యాల ఐలమ్మ.. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత వర్ధంతి సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అనుచరులు బీఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరులు, సీనియర్ నాయకులున్నారు.


కందనూలులో..

బిజినేపల్లి : చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి చంద్రశేఖర్, నిరంజన్ పాల్గొన్నారు.

తెలకపల్లి : చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్, ఆలేటి శివుడు, రాజశేఖర్, ప్రసాద్, మహేష్, సురేష్, మణిందర్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు దాసరాజుల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని నివాళలర్పించారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీఎస్పీ జిల్లా నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈనెల 26న ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతకుంట కళ్యాణ్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, అసెంబ్లీ కమిటీ నాయకులు మడుపు నాగేష్ (మాజీ డిప్యూటీ సర్పంచ్), డి.రాముడు, మొగులాల్, విష్ణు, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మధు పాల్గొన్నారు.


కొల్లాపూర్ రూరల్..

వంగూరు : మండల కేంద్రంతో పాటు పోల్కంపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో గ్రామ రజక సంఘం అధ్యక్షులు భోజరాజ కాశీనాథం, బొజ్జ రాజారెడ్డి, మాజీ డిప్యూటీ చిలకేశ్వరం రాజన్న స్వామి, లట్టుపల్లి సాయిలు, సుమను, మురళి, చక్రవర్తి, రాజు, అజయ్, గెల్వయ్య, రాములు, రామచంద్రం, ఆనంద్, హరిదాసు, పర్వతాలు, మణెమ్మ, సీపీఐ(ఎం) బాలస్వామి, జువ్వ కృష్ణయ్య, అక్కి మురళి గౌడ్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మండల కేంద్రంలోని బస్టాండ్ సేల్టర్ వద్ద ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, జానపద కళాకారులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు ఇంద్రకంటి అక్బర్, ఇంద్రకంటి ఆంజనేయులు, ఇంద్రకంటి శ్రీనివాసులు, ఇంద్రకంటి ఉమాశంకర్, ఎంపీటీసీ రేణుక నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ దండు చంద్రయ్య, వార్డు మెంబర్ పెబ్బేటి ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, జానపద కళాకారులు తుపాకుల వెంకటేష్, కాటపాగ నరసింహ, తన్నీరు మల్లేష్, పర్వతాలు, కశవులు, గడ్డం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


బిజినపల్లిలో..


పెద్దకొత్తపల్లిలో..


కోడేరులో..

నవతెలంగాణ
నారాయణపేట
బుధవారం సెప్టెంబర్ 11, 2024 www.navatelangana.com

13న రైతు ధర్నాను జయప్రదం చేయండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గోపాల్



నవ తెలంగాణ - కోస్గి

అర్హులైన రైతులకు పంట రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ గోపాల్, అంజిలయ్య కోరారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో ధర్నా కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులందరికీ రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డు, తదితర నిబంధనల పేరుతో రైతులకు రుణమాఫి చేయకుండా కాలయాపన చేయడం సరైందికాదన్నారు. రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమా ండ్ చేశారు. ప్రభుత్వం పంట పెట్టుబడికిచ్చే రైతు బంధు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టుకున్నారన్నారు. వెంటనే పెట్టుబడి రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

డీఈఓ కార్యాలయం ఎదుట .. మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఉపాధికి విఘాతం కలిగించే సెంట్రలైజ్డ్ కిచెన్ ఆలోచన విరమించుకోవాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టు బానిసల్లాగా వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వ రంగ మధ్యాహ్న భోజన కార్మికులకే డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులు అమలు కావడం లేదని, అప్పులు చేసి బడి పిల్లలకు వంటలు వండి పెడితే ప్రభుత్వాలు నెలలు తరబడి బిల్లును ఇవ్వడం లేదని, ఐదు మాసాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. బావిభారత పౌరుల ఆరోగ్యకర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమైందని, కార్మికుల శ్రమను గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అక్షయపాత్ర, హరే రామ హరే కృష్ణ లాంటి స్వచ్ఛంద సంస్థల చేతుల్లో పాఠశాల విద్యార్థుల భవితను ఉంచడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వమే బియ్యంతో పాటు కోడిగుడ్లు గ్యాస్ సిలిండర్లు తదితరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు, పీఎఫ్ , ఈఎస్ఐ గ్రాట్యువిటీ రూ.5 వేల పెన్షన్, ప్రమాద బీమా రూ.20 లక్షలు, సహజ మరణ బీమా రూ.10 లక్షల చొప్పున కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని డీఈవోకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు జమీర్ అలీ, రేఖ, లక్ష్మి, పార్వతమ్మ, తాయమ్మ, రాజా రెడ్డి, సాయమ్మ, అనిత, పద్మ, వెంకటమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పోటీలు



నవ తెలంగాణ - క్రిష్ణా

మేరీ మెమోరియల్ స్కూల్ డాక్టర్ జాన్ జక్కరియా స్మారకార్థం ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణ ఎస్సై నవీద్, కృష్ణ మాజీ జెడ్పీటీసీ, పాఠశాల కరస్పాండెంట్ జెకరియా ప్రిన్సిపాల్ వెంకటేష్ ,క్రీడల నిర్వహణ కార్యదర్శి బీ గోపాలం, అలీ హాజరై క్రీడా పతాకా ఆవిష్కరణ, క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని , తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల వైపు మళ్లించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం, సమాజంలో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు 8 ప్రైవేటు పాఠశాలలో పాల్గొన్నారని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మేకలు, పశువులు పొలాల్లో పంటలు మేయడంతో పాటు పంటలను పాడుచేస్తుండటంతో నష్టం వాలుతుందని, వాటి నుంచి పంటలను కాపాడాలని కోరుతూ రైతులు ఊట్కూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్లపై పశువులను మేకలను వదిలివేయడంతో రాత్రి సమయంలో పొలాలకు వెళ్లి నష్టం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేతికొస్తున్న పంటలు నష్టపోయే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పశువులను మేకలను వారి పెంపకదారులు ఇంటి వద్దనే కట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో అందరి సూచనలు, సలహాల మేరకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం ..

• బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

నవతెలంగాణ - నర్వ

బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ గ్రామ స్థాయి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్వ మండల పరిధిలోని లంకాల,రాంపూర్ తదితర గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురితో సభ్యత్వాలను చేయించారు. ఈ కార్యక్రమంలో సిద్దన్న, నగేష్, నరసింహారెడ్డి, సత్యాన్న, కుర్వ నాగరాజు, చాకలి శ్రీను, ముష్టి వెంకటేష్, సతీష్, బీ. శివ, కొట్టం బలేశ్వర్ రెడ్డి, అంజన్న, లింగన్న, ఎన్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీఎల్ సీజన్ 2 టోర్నమెంట్ ప్రారంభం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని పేరపళ్ళ గ్రామం మీది తండా గ్రామపంచాయతీ కి చెందిన డ్రైవర్ గోపి సంతోష్ పవర్ ఎంపీల సీజన్ 2 టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ను నారాయణపేట జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఆటలు ఆడడం వలన ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. అంతకు ముందు బంజారా ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ హై స్కూల్ పిఈటి గణేష్, రాకేష్, మల్లేష్, గోపాల్, సేవ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

• జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి

నవ తెలంగాణ - నర్వ

ప్రభుత్వము తక్షణమే ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాన్ని 26000 అమలు చేయాలని ఆశాల యూనియన్ నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నర్వ మండల కేంద్రంలోని మెడికల్ అధికారి కేశవ్ కి ఆశాలతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎంకు 6శాతం నిధులు పెంచి రెగ్యులర్ స్కీంగా కొనసాగించాలని, ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశాలకు అరకొర వేతనాలనందిస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకోవడం ప్రభుత్వాలకు సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, ఆశా యూనియన్ పీ ఎస్ సీ నాయకులు శివలింగమ్మ, మంజుల, అనిత, జయమ్మ సుజాత, లక్ష్మీ, మణమ్మ తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



మక్తల్‌లో..

నవతెలంగాణ - మక్తల్

కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కు 6శాతం నిధులు పెంచి రెగ్యులర్ స్కీంగా కొనసాగించాలని, ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మండలం కర్నే గ్రామం మెడికల్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ , ఆశా యూనియన్ పీఎస్సీ అధ్యక్షులు గోవిందమ్మ, ఇందిరమ్మ, యశోద, అనిత, అమీన బేగం, రసీద బేగం, సావిత్రమ్మ, సుజాత, వెంకటమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూమి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

• రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సంజన్న, మండల అధ్యక్షుడు బొజ్జన్న

నవ తెలంగాణ - నర్వ

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని, దోపిడీ నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సంజన్న, మండల అధ్యక్షుడు బొజ్జన్న,గ్రామ అధ్యక్షుడు లక్ష్మన్న అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని నర్వ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. ఆమె అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆశయం సాధనకు కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రజక సంఘం నాయకులు ఎర్ర బుచ్చన్న, డ్రైవర్ బుచ్చన్న, రమేష్, యాదేశ్, గోపి, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



క్రిష్ణాలో..

నవ తెలంగాణ - క్రిష్ణా

తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన శైలిలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో హిందూపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ బహుజన చైతన్యానికి , మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతికనీ కీర్తించారు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆమె జీవితం ఒక ఆదర్శప్రాయమన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన గొప్ప మహిళ, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకరప్ప, శంకర్, శివరాజ్, రవి, నరసింహ, దేవప్ప తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని మంగళవారం స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలో తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక రజక సంఘం నాయకులు, మరికల్ మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ బుచ్చప్ప మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ సేవలు మరువలేని కొనియాడారు. ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకుంటూ, ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఎస్ బుచ్చన్న, చిన్న బాలు, కొండన్న, భాస్కర్, మోహన్, అఖిలపక్ష నాయకులు వీరన్న, బసంత్ గారు, దండు రాములు, సురటీ చంద్రశేఖర్, పోలేమోని రామకృష్ణ, వెంకటేష్ గౌడ్, పేరి రామకృష్ణారెడ్డి, బొంబాయి నారాయణ, రవి గౌడ్, కాజా, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో..

దళారుల కబంధ హస్తాల నుంచి రైతులను కాపాడాలి

• పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దళారుల కబంధ హస్తాల నుంచి రైతులను కాపాడాలని పాలమూరు అధ్యయన వేదిక నాయ కులు కోరారు. మంగళవారం గద్వాల వ్యవ సాయ మార్కెట్‌ను పాలమూరు అధ్యయన వేదిక, రైతు సంక్షేమ సంఘాల ప్రతినిధులు సందర్శి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీ వల ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కార ణంగా రైతు జీవితం అసాంతం కుదేలైపోయిందనీ, పుట్టెడు అప్పుల్లో మునిగి విలపిస్తున్న రైతు నెత్తురును చెమట జేసీ పండించిన వేరుశెనగ పంటను జిల్లా నలుమూలల నుంచి అమ్మకానికి గద్వాల మార్కెట్ కు తరలిస్తే ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా సిండికేటై పదురుకొన్న దళారీ వ్యాపారుల కుట్రల మూలంగా క్వింటాలు వేరుశెనగ రూ.1500 నుంచి రూ.2700, అతికష్టంగా రూ.3000 దాటని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నా యని అన్నారు. ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఇంత మంది ఉన్నతాధికారులు ఉండి కూడా వ్యవసాయ మార్కెట్లో కొలతలూ, తూకాల నుంచి హరాజ్ పట్టీలదాకా కొనసాగుతున్న మోసాల నుంచి రైతు లకు రక్షణా, భద్రతా లేని అసహాయ పరిస్థితులు నెల కొని ఉండే దైన్యం ఇక చెల్లదని అ న్నారు. తేమ ఉన్నదని, మన్ను ఉన్నదని, తుఫానులో నానాయని సాకులు చూపుతూ అధ్వానమైన ధరలకు దళారులు రైతుల పంటలు కాజేస్తుంటే ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తూ ఉండడం కాకుండా ప్రభుత్వానికి రైతుల పరిస్థితులనూ, తుఫాను బీభత్సా లను వివరిస్తూ వెంటనే నష్ట పరిహార నివేదికలు పంపమని ఆదేశించి నష్టపోయిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంక్షేమ సంఘం నాయకులు కృష్ణయ్య, గోవిందు, రాములు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



బాంబు డిస్పోసల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండల కేంద్రంలో బాంబు డిస్పోజల్స్ పోలీస్ బృందం, డాగ్స్ స్కార్డ్ పోలీసులు జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, ప్రధాన చౌర స్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అలాంటి వాటి సమాచారం సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.

ప్లాట్లు, పట్టాలు అందజేత



గట్టు : గత పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి చిన్నంపల్లి గ్రామం మొత్తం నీటి మునిగిపోయింది. రెండు రోజుల నుంచి అధికారులు అక్కడే ఉండి వారికి కావాల్సిన ప్లాట్లు ఏర్పాటు చేసి పట్టాలు అందజేశారు. అదేవి ధంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఆర్ఆర్ సెంటర్లో విద్యుత్తును ఏర్పాటు చేశారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని అందించారు. గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం చిన్నంపల్లి గ్రామంలో రెండు టీం లుగా ఏర్పడి వారికి ప్లాట్లు, పట్టాలను పంపిణీ చేసి తప్పులున్నవారికి సరి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, మల్లకల్ తహసీల్దార్ జమీర్ అమాద్ , మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి రవీందర్ గౌడ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడికి పూజలు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని బీ.ఎస్.కే యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని పూజ కార్యక్రమంలో టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి పాల్గొని మట్టి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ చేతుల మీదుగా ధరూర్ రవికి పట్టు కండువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
5
బుధవారం సెప్టెంబర్ 11, 2024 www.navatelangana.com

చిన్నోనిపల్లి, నాగర్‌దొడ్డి ..
గ్రామాలకు ఆర్థికసాయం అందించాలి

- మంత్రి జూపల్లితో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పునరావాస కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అత్యవసర సహాయ కింద తక్షణ ఆర్థిక సాయం అందజేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. మంగళవారం హైదరా బాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ముంపు గ్రామాల సమస్యలపై మంత్రికి విన్నవించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలతో చిన్నో నిపల్లి, నాగర్‌దొడ్డి ప్రాంతాలు పూర్తిగా వరదనీటితో నిండిపోయాయని, దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌ఆర్ సెంటర్లకు వెళ్లి నివసించడానికి అక్కడ మౌలిక సదుపా యాలు కల్పిం చాలని కోరారు. ముంపు ప్రాంతాల నుంచి ఆర్ ఆర్ సెంటర్‌కు వెళ్తున్న ప్రజ లకు అత్యవసర ఆర్థికసహాయం చేయాలని కోరారు. ఇందుకు ఇరిగే షన్ మంత్రి సాను కూలంగా స్పందించి కలెక్టర్‌కిఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

- మండల విద్యాధికారి శివప్రసాద్



నవతెలంగాణ - ఉండవల్లి

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలు కొనసాగు తున్నాయని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండ లంలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాల సందర్శించి అక్కడ విద్యార్థుల విద్యా బోధనలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాఠ్యాం శాలు చదివించి అర్థమయ్యే విధంగా విద్యార్థులు చెప్పే విధానాన్ని బట్టి సంతో షం వ్యక్తం చేశారు. ఐదోతరగతి విద్యార్థినితో సామాన్య శాస్త్రాన్ని చది వించారు. విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉన్నత స్థాయిలో చదివే ందుకు ముందు ంటున్నారని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు. ప్రభుత్వ మేను ప్రకారం భోజనాన్ని నాణ్యవంతంగా అందించాలని ప్రధానోపా ధ్యాయుడు జయన్నకు సూచించారు. ఆకు కూరగాయలతో పాటు గుడ్డు, సాంబరు తప్పకుండా అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పరిశీలన నిమిత్తం విద్యార్థులు భోజనాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలి

- డీసీఈబీ సెక్రెటరీ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ - ధరూర్

పాఠశాల విద్యార్థులు 75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని డీసీఈబీ సెక్రెటరీ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధరూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మన్నపురం పాఠశాలలను జిల్లా విద్యా శాఖ డీసీఈబీ సెక్రెటరీ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి సందర్శించారు. అలాగే మంగళవారం మూడో తరగతి ఆరో తరగతి తొమ్మి దవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎస్ ఏఎస్ పరీక్షలను పరిశీలించారు. మన్నపురం పాఠశాలలో హాజరు శాతం తక్కువ ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు సమావేశపరిచి ఎందుకు లాంగ్ ఆబ్సెంటీస్ అవుతున్నారని తెలుసుకొని తల్లిదండ్రులను మోటివేట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో కనీసం 75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని, డ్రాప్ అవుట్ పిల్లలను విధిగా బడికి తీసుకు రావడానికి ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ కృషి చేయా లన్నారు. పత్తి చేళ్లలో పనిచేసే పిల్లలందరూ బడిలో ఉండే టట్లు తల్లిద ండ్రుల, గ్రామస్తుల సహకారం తీసుకొని పిల్లలు బడికి వచ్చే విధంగా చూడాల నిసూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు గుడ్లు అందించాలని , వర్షాకాలం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మధ్యాహ్న భోజనం వండాలని వంట వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నర్సింహులు ఉన్నారు.

అరకొర వసతులతో ..
గద్వాల అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల

- నిర్లక్ష్యంగా జిల్లా యంత్రాంగం
- బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సమస్యలు తిష్టవేశాయని అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తుందని బీఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆ పాఠశా లను సందర్శించి ఆయన మాట్లాడారు. గద్వాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలలో రోజురోజుకు పరిస్థితి దిగజారిపోయి విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఈ జిల్లాలో ఉందన్నారు. గద్వాల్ అర్బన్ రెసిడెన్షియన్లో 15 రోజులుగా బోరు పనిచేయక ప్రైవేట్ బోర్ దగ్గరనే ఆరుబయటనే స్నానాలు, బకెట్ తీసుకొని బయటకు పరిగెడుతున్న విద్యార్థుల పరిస్థితి ఘోరంగా ఉందని, కనీసం విద్యార్థులకు బాత్రూంలు కూడా సరిపోను పరిస్థితి నెలకొందన్నారు. 120 మంది విద్యార్థులకు రెండు బాత్రూమ్‌లే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గదులలోని కిటికీలకు జాలీలు లేకపోవడంతో రాత్రిపూట దోమలు విపరీతంగా కుడుతున్నాయని,పక్కనే సెప్టిక్ ట్యాంక్ ఉండడంతో దుర్వాసన వెదజల్లు తుందని విద్యార్థులు వాపోతున్నారు. అదేవిధంగా ఎల్లవేళలా అరు బయటే స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నీటి సౌకర్యం, కిటికీలకు జాలీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన తిరుమలేష్‌కి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 21,000వేల చెక్కును ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, నాయుడు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, నాయ కులు చక్రధర్ రావు, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

వీరనారి చాకలి ఐలమ్మ

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలం గాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ త్యాగం, అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె చూపిన ధైర్యం నేటి తరానికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ అవరణలో జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిస్వార్థంగా, నిస్సహా యుల పక్షాన నిలబడి జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడిన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ చూయించిన స్ఫూర్తితో సమాజంలో సమానత్వాన్ని సాధి ంచ డానికి, నేటి తరానికి ఆమె త్యాగం, పట్టుదలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. వీర భద్రప్ప, ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు..

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నరసింహా

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని పేదలందరికీ భూ పంపిణీ కోసం పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాల యంలో ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత జాతులందరినీ ఏకం చేసి ఉత్పత్తి చేసిన వ్యక్తి కే ఉత్పత్తిపై అధికారంఉండాలని చైతన్యం కల్పించిందన్నారు. భూస్వా ములు జమిందార్‌లు రైతులపై చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా అందరినీ సంఘటితం చేసి దున్నేవాడిదే భూమి ఉత్పత్తి చేసిన వారికే సంపదపై హక్కు అని నిన దించి పీడిత జాతులకు అండగా సా యుధ పోరాటలు చేసిందని పేర్కొన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం లో భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలని ప్రజలు ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. అట్టడుగు కులాలు ఉత్పత్తిని చేస్తున్నప్పటికి సంపదపై పెతనం మాత్రం పెట్టుబడిదారులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. భూమి ఆర్థిక సాధికారతకు మూలమని, అలాంటి సహజ వనరులను బడా కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు ధారధతం చేస్తూ అట్టడుగు ప్రజలకు మాత్రం భూమిని దూరం చేస్తూ వారిని బానిసలుగా చూస్తున్నారని విమర్శి ంచారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసే భూ పోరాటాలకు ప్రజలు కలిసి రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసి ంహ, నర్మద , కార్మికులు రంగన్న , రామకృష్ణ, కళ్యాణ , విష్ణు , రాజేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతంగా సాయూధ పోరాట యోధురాలు ఐలమ్మ

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పద్మ

గద్వాల జిల్లా కేంద్రంలోని 12 వ వార్డ్ గంట వీధిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రత్నమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ మహిళల



తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని అమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ తెలంగాణలో భూస్వాముల పటేల పట్వా రిలకు దీటుగా నిలబడిందని, ఆత్మగౌరవ పోరాట నినాదాన్ని వినిపిం చింద న్నారు. దుర్భర బతుకులకు చరమగీతం పాడేందుకు నడుం బిగించి ంద న్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్ప మ్మ, పార్వతమ్మ,రేవతి, కృష్ణవేణి, అంజనమ్మ, వేంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని.. ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ- ధరూర్

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ కార్మికులు మంగళవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ధరూర్ మండలంలోని గ్రామపంచాయతీలలో దాదాపుగా 8 నెలల జీతాలు చెల్లించాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలని, ప్రతినెల నెల జీతా లు చెల్లించాలి మల్టీపర్పస్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, రెండు నెలల నుండి 8 నెలల వరకు పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని, లేని ఎడల రా నున్న వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ నాగన్న, తిమ్మప్ప, శంకర్య సవరణ, బీసయ్య, శంకరమ్మ రంగమ్మ, రామకిష్టమ్మ, సుజాతమ్మ అనతమ్మ తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్ సేవలపై విద్యార్థినులకు అవగాహన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. పోలీస్ షీ టీమ్ బృందం మంగళవారం గద్వాల్ పట్టణంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థులకు టీం సేవలు, మహిళలు వేధింపులకు గురై నప్పుడు షీటీం ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేక ంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. అలగే వేధింపుల



రకాలు, షీ టీం ను అప్రోచ్ అయ్యే విధానం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై తెలిపారు. విద్యా ఆవశ్యకత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో కేసుల నమోదు, శిక్షలపై వివరించారు. మహిళలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, షీ టీమ్ సభ్యులు దివ్యవాణి, హన్మంతు , లోకేశ్వరీ , విద్యార్థినులు పాల్గొన్నారు.

వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి : ట్రాఫిక్ ఎస్ఐ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వాహనదారులు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు హెచ్చరించారు. మంగళవారం గద్వాల పట్టణంలోని సర్కిల్ కార్యాలయ పరిధిలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. అదేవిధంగా మద్యం తాగి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని సూచించారు. వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, యూగేందర్, తిమ్మప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ సంవత్సరం జోగులాంబ గద్వాల్ జిల్లాలో దాదాపు 29 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ అధికారి అక్బర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మిరప నాటినప్పటి నుం నిరవధిక వర్షాల వల్ల పంట పెరుగుదల సరిగా లేకపో వడం, మొక్కలు చని పోవడం, ఎండు తెగులు ఆకుపచ్చ తెగులు సూక్ష్మ పోషక లోపాలు ,కాయ కుళ్ళు వంటి లక్షణాలతో పంట నష్టం జరిగే అవకాశం ఉందని, ఎండు మిరప నారు కూడా అధిక వర్షాలకు గురై నారుకుళ్ళు, కాలర్ రాట్, ఆకుపచ్చ తెగులు కు గురైందన్నారు. ఈ నారు మొక్కలను ప్రధాన పొలం లో నాటినప్పుడు వర్షాల వల్ల తెగులు సమస్య ఎక్కువై ఇంకా నష్టం జరుగుతుందని తెలిపారు. అధిక వర్షాల సమయంలో మిరప పంట రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఎండు తెగులు సోకిన మొక్కలకు వెంటనే కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రా.ం ప్లాంట మైసిన్/ స్ట్రెప్టోమైసిన్ 20-50 గ్రాములను 200 లీ. నీటిలో కలిపి ద్రావణాన్నిమొక్కల వేరు భాగం తడిసేలా మొదలలో పోయాలని పేర్కొన్నారు. మొక్క ఆకులు బాగా తడిచేలా పిచికారి చేయాలని, పొలంలో ఏమా త్రం నీరు నిల్వ ఉండకుండా కాలువలు చేసి నీటిని బయటకు తీసివేయాలి. భూమిలో ఎక్కువ తేమ ఉన్నప్పుడు వీళ్ళ ద్వారా వర్షాకాలను తీసు కోలేవు, భూమిలోని పోషకాలు వర్షపు నీటిలో కొట్టుకుపోవడం వలన పోషక లోపాలు ఏర్పడతాయి. దీనికోసం పాలఫీడ్(19:19:19) 5 గ్రా., ఫార్ములా -6 (5 గ్రా) లీటరుకు ఇంటికి కలిపి రెండుసార్లు పిచికారీ చేయాలి. ఎకరం చొప్పున యూరియా 30 కిలోలు పొటాష్ 30 కిలోలు వెయ్యాలి. ఆకులపై మచ్చలు మరియు కాయ కుళ్ళు ఉన్నట్లయితే ప్రోఫికోనజోల్ మి.లీ/లీ లేదా అజాక్సిస్ట్రోబిన్ 1 గ్రా/ లీటర్ లేదా థయోఫినేట్ మిథైల్ 1 మి.లీ/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. తేమ వలన మిర్చి, పొగాకులో లద్దె పురుగు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ప్రోఫినోఫాస్ 2 మీ. లీ /లీటర్ లేదా 0.40 గ్రా./లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలని సూచించారు. మొక్కలు పడిపోకుండా మొక్క పొదలలో మట్టిని ఎగదో యాలి. దీనివల్ల భూమిలో తేమ త్వరగా ఆరి మొక్క వేర్లకు గాలి ప్రసరణ జరుగుతుంది. తామర పురుగుల నివారణకు ఎకరానికి 50 చొప్పున జిగురు అట్టలను అమర్చుకోవాలని, పసుపు రంగు అట్టల కన్నా నీలిరంగు అట్టలు తామర పురుగులను ఎక్కువగా ఆకర్షి స్తాయి. వేప నూనె (10000 పిపిఎం) 3మి. లీ/ లీటర్ నీరు ం స్టిక్కర్ 0.50 మి.లీ కలిపి పిచికారి చేయాలి .తల్లి పురు గులు గుడ్లు పెట్టకుండా వేపనూనె నివారిస్తుంది. పురుగుమందులు పీప్రో నిల్ 80WG 40- 50 గ్రా. /ఎకరానికి లేదా ఎస్టమాఫ్రీడ్ ఏమీడ క్లోప్రిడ్ం ఫిప్రోనేల్ 40WG 40గ్రా/ఎకరానికి నాలుగు రోజుల వివదిలో మార్చి మార్చి పిచికారి చేయాలని అన్నారు.

అధిక వర్షాలు సమయంలో ..

కూరగాయల పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు

పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలి. మొక్కలకు సరిపోయినంత ఆకులు,కొమ్మలు ఉన్నట్లయితే 0.3% (13-0-45 నీటిలో కరిగే ఎరువు మల్టీ కే) లేదా 2% యూరియా ద్రావణాన్ని 2-3 సార్లు మొక్క తడిచేటట్టుగా వారంలో పిచికారి చేయాలి. కూరగాయల యొక్క విత్తనాలను కొత్తగా నాటినట్లయితే వాటిని తీసి వేసి మరల నాటుకోవాలని అన్నారు పంటకు నాకు మధ్య కాయకుల్లో బూతు తెగుళ్ల అధి కంగా ఉంటుంది కాబట్టి ముందు జాగ్రత్తగా లెటర్ నేటికీ కార్బన్ డిజిమ్ం మ్యాంకో జెబ్ 2.50 గ్రా.కలిపి రెండుసార్లు పిచికారి చేయాలి. వేరుకుళ్ళు ఆశిం చిన పంటలలో కాపరాక్సి క్లోరైడ్ 30 గ్రా. లేదా కార్బన్ డేజిమ్ 10గ్రా . 10 లీటర్ల నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని మొక్కలు పొదల్లో పోయాలని తెలిపారు.

విద్యాబోధనలపై శ్రద్ధ కనబర్చాలి

- నోడల్ అధికారి విష్ణువర్ధన్



నవ తెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధనలపై ప్రధానోపా ధ్యా యులు, ఉపాధ్యాయులు , అంగన్వాడీ వర్కర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల నోడల్ అధికారి విష్ణువర్ధన్ అన్నారు. మంగళవారం మనపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ విద్యా ర్థులు చదువుతున్న పరిస్థితులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ పిల్లల కు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు గుడ్డు, ఆట, పాటలు వంటి కార్యక్ర మాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటేష్ , ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్స్ సుమిత్ర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.